క్లుప్తంగా

కేటీఆర్‌ను కలిసిన కోలేటి



పూలమొక్క అందజేస్తున్న కోలేటి దామోదర్

గోదావరిఖని: బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ను పోలీస్‌హౌసింగ్‌బోర్డు మాజీ చైర్మన్‌ కోలేటి దామోదర్‌ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్టీపీసీ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న సీజీఎం కేదార్‌ రంజన్‌

జ్యోతినగర్‌: ఎన్టీపీసీ అధికారుల సంఘం నూతన సంవత్సరం–2024 డైరీని ఆవిష్కరించారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు పరిపాలనా భవనంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ కేదార్‌ రంజన్‌ పాండు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డైరీ అనేది దైనందిన కార్యక్రమాలను పొందుపరిచే వేదిక అన్నారు. ప్రతి ఒక్కరు తాము సాధించాల్సిన, సాధించిన వాటిని జీవితంలో గుర్తు చేసుకునేందుకు డైరీ ఉపయోగపడుతుందన్నారు. డైరీని రూపొందించిన అధికారుల సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. జనరల్‌ మేనేజర్లు, అధికారులు, ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు అధికారుల సంఘం అధ్యక్షులు నాయుడు, ప్రధాన కార్యదర్శి సోమ్లా భూక్యా, కేఎల్‌వి.రాజేశ్‌, సత్యనారాయణ, శైలజ, శోభన్‌ బాబు పాల్గొన్నారు.

కరసేవకులకు సత్కారం



సత్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్‌: అయోధ్యలో శ్రీరామమందిర నిర్మాణంలో భాగస్వాములైన కరసేవలను సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో సత్కరించారు. పెద్దపల్లికి చెందిన ఠాకూర్‌ రాంసింగ్‌, జంగ చక్రధర్‌రెడ్డి, ఠాకూర్‌ హన్మాన్‌సింగ్‌, జాపతి కొమురయ్యను సోమవారం సత్కరించారు. అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తి కావొచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు సమ్మయ్య, శ్రీనివాసరావు, సదానందం, నరేశ్‌, రాజవీరు, రవి, మనోహర్‌, కుమార్‌, సంతోష్‌, క్రాంతి, బాలాజీసింగ్‌ ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని గుండ్లపల్లె, కనగర్తి, మడక గ్రామాల్లో ఎస్సై నూతి శ్రీధర్‌ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా జమ్మికుంటకు వెళ్లే అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాలో నూతనంగా నిర్మించిన శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బసంత్‌నగర్‌కు చెందిన వెంకటరమణాచార్యుల ఆధ్వర్యంలోని వేదపండితుల బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్‌ బదావత్‌ రాజునాయక్‌ దంపతుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించనున్న విగ్రహాలకు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆంజనేయస్వామి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.

మాదిగశక్తి జిల్లా కన్వీనర్‌గా రవి

పెద్దపల్లిరూరల్‌: మాదిగశక్తి జిల్లా కన్వీనర్‌గా కల్లెపల్లి రవిని నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్‌సన్నీ తెలిపారు. మాదిగల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతూ అంబేద్కర్‌, కాన్షీరాం ఆశయ సాధనకు పాటుపడతామన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పెద్దపల్లిరూరల్‌: వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే



ముత్తారం కస్తూర్బాలో..



మంథని: వేడుకల్లో పాస్టర్లు, సంఘం పెద్దలు



యైటింక్లయిన్‌కాలనీ: వేడుకల్లో నాయకులు



రామగిరి: వేడుకల్లో ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని వివిధ గ్రామాల్లో 2024 నూతన సంత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌ కట్‌ చేసి స్వీట్లు పంచిపెట్టారు. హ్యాపీ న్యూయర్‌ అంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో గేమ్‌షో నిర్వహించి విజేతలకు బహుమతి అందించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పెట్రోలింగ్‌ నిర్వహించారు.

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలోని యాదవ నగర్‌లో పంట పొలాల్లో మహిళా రైతులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్‌ కట్‌ చేసి సంబరాలు చేసుకున్నారు. యాదవ్‌ నగర్‌కు చెందిన మహిళా రైతులు పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి న్యూ ఇయర్‌ సెలబ్రేషన్స్‌ జరుపుకున్నారు. కేక్‌ కట్‌ చేసి శుభకాంక్షలు తెలుపుకున్నారు. ముత్తారంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. కేజీబీవీ ఎస్‌వో కమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి పట్టణం శాంతినగర్‌లోని చర్చిలో సోమవారం జరిగిన న్యూఇయర్‌ వేడుకల్లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. కేక్‌ కట్‌ చేసి మిఠాయిలు పంచారు. నాయకులు రాజు, జగదీశ్‌, వరప్రసాద్‌, మల్లయ్య, శ్రీనివాస్‌ ఉన్నారు.

రామగిరి: నూతన సంవత్సరం సందర్భంగా ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎస్‌.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు ఉద్యోగులకు, అధికారులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయంలో జీఎం ఎస్‌.సుధాకర్‌రావు కేక్‌ కట్‌ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏపీఏ గనిలో జీఎం కె.వెంకటేశ్వర్లు కార్మికులు, అధికారులతో కలిసి వేడుకలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో ఏపీఏ గనిలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి సమష్టిగా కృషి చేద్దామని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన అధికారులు, ఆయా గనులకు చెందిన కార్మికులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో, సెంటినరీకాలనీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం కాలనీ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు నూతన సంవత్స వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్‌ కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్‌, కిషన్‌ నాయక్‌, నరేశ్‌, అశోక్‌, సాయి, అనీత, స్వర్ణలత పాల్గొన్నారు.

మంథని: పట్టణంలోని సియోను ప్రార్థనా మందిరంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు వల్లూరి ప్రభాకర్‌, పెంద్రు ప్రసన్న కుమార్‌, మంథని మార్క్‌, కలువల సామ్యూల్‌, అజ్మీరా దయారాజ్‌, గద్దల రాజేశ్‌, ఇంటర్నేషనల్‌ మిషన్స్‌ ఇండియా కోశాధికారి అంకరి కుమార్‌, సంఘం పెద్దలు మంథని ప్రసాద్‌, అందె రమేశ్‌ ఉన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏసీపీ మహేశ్‌



రాష్ట్ర చిల్డ్రన్‌ ఫిలిం డిస్ట్రిబ్యూటర్‌ వినోద్‌రెడ్డి

సుల్తానాబాద్‌: ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. సుల్తానాబాద్‌ పట్టణంలోని హెబ్రోన్‌ చర్చిలో 2024 నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కేక్‌ కట్‌ చేశారు. అనంతరం చర్చిలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. కాంగ్రెస్‌ నాయకులు అంతటి అన్నయ్యగౌడ్‌, ఊట్ల వరప్రసాద్‌, చింతల సునీత, రాజు, ఎండీ నిషాద్‌, రఫీక్‌, మొబిన్‌, రవీందర్‌, చర్చి పాస్టర్‌ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పోలీస్‌ అధికారులు

ఎలిగేడు/సుల్తానాబాద్‌: పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్‌, సుల్తానాబాద్‌ సీఐ కర్రె జగదీష్‌, పెద్దపల్లి సీఐ అనిల్‌ కుమార్‌ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సుల్తానాబాద్‌, ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌, జూలపల్లి, పెద్దపల్లి ఎస్సైలు విజేందర్‌, శ్రీధర్‌, శ్రీనివాస్‌, వెంకటకృష్ణ, మహేందర్‌ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును ఏసీపీ ఎడ్ల మహేశ్‌తో పాటు సీఐలు, ఎస్సైలు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యేను రాష్ట్ర చిల్డ్రన్‌ ఫిలిం డిస్ట్రిబ్యూటర్‌ అల్లం వినోద్‌రెడ్డి సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి న్యూఇయర్‌ గ్రీటింగ్స్‌ తెలిపారు.

మగ్గంవర్క్‌తో మహిళలకు స్వయం ఉపాధి



సర్టిఫికెట్లు అందిస్తున్న ఏజీఎం జయప్రకాశ్‌

సుల్తానాబాద్‌: మహిళలకు మగ్గం వర్క్‌తో జీవనోపాధి పొందవచ్చని నాబార్డ్‌ ఏజీఎం జయప్రకాశ్‌ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీవాణి పీజీ కళాశాలలో మగ్గం వర్క్‌ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, స్టైఫండ్‌ అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్వయం ఉపాధితో ఇతరులకు ఆదర్శంగా ఉండడమే కాకుండా కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు విద్యావంతులైన కుటుంబాలు అక్షరాస్యతతో పాటు ఉపాధికి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీరావు, స్పందన సేవా సొసైటీ ఆర్గనైజర్‌ శోభారాణి, శ్రీవాణి విద్యాసంస్థల అధినేతలు రేకులపల్లి శశాంక్‌, సుష్మ పాల్గొన్నారు.

ఆర్జీ–3లో 95శాతం బొగ్గు ఉత్పత్తి



మాట్లాడుతున్న అధికారులు

రామగిరి: డిసెంబర్‌లో ఆర్జీ–3లో 95 శాతం, ఏపీఏలో 102 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎస్‌.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్థానిక రామగిరి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్జీ–3లో నిర్దేశించిన 5.60 లక్షల టన్నులకు 5.32 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 95 శాతం నమోదు చేశామని, 85 శాతం మట్టి తీశామని, 8.01లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని వివరించారు. ఏపీఏ గనిలో నిర్దేశించిన 1.50 లక్షల టన్నులకు 1.53 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 102 శాతం నమోదు చేశామని, 1.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్‌ పి.ఏలీషా, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ఫైనాన్స్‌ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు ఎస్‌.రాధాకృష్ణ, కె.రాజేందర్‌, ఎస్‌.రమేశ్‌, ఐఈ డీజీఎం కె.చంద్రశేఖర్‌, సివిల్‌ డీజీఎం పద్మరాజు, పర్సనల్‌ మేనేజర్‌ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక



రామగుండం: అంతర్గాం మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా సోమనపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కమిటీ ప్రకటించింది. మండల గౌరవ అధ్యక్షుడిగా ఎలిగేటి లింగయ్య, ఉపాధ్యక్షులుగా మార్క చంద్రయ్య, దొంతుల భీమయ్య, బండారి గురువయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డున శ్రీనివాస్‌, కోశాధికారి ఎనగందుల శ్రీనివాస్‌, సలహాదారులుగా దొంతుల పోచయ్య, జోగు శంకరయ్య, లైశెట్టి రాంచందర్‌ను ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీకి కృషిచేసిన పద్మశాలీ సంఘం జిల్లా గౌరవ సలహాదారు వంగ వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లకట్ల రాజేశం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అందె సదానందం తదితరులకు మండల కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం

ధర్మారం: కాంగ్రెస్‌ మండల సేవాదళ్‌ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కమ్మరిఖాన్‌పేట తండాకు చెందిన లావుడ్య వాగ్యానాయక్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి ప్రకటించారు. సోమవారం స్థానిక గౌతమిబుద్ధ ఫంక్షన్‌హాల్‌ సేవాదళ్‌ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా వాగ్యానాయక్‌, మండల ఉపాధ్యక్షుడిగా ఇస్లావత్‌ తిరుపతినాయక్‌ను ఎన్నుకున్నట్లు స్వామి ప్రకటించారు.

ఓసీపీ–2 విస్తరణకు సహకరించండి



మాట్లాడుతున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 విస్తరణకు పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని జీఎం ఎస్‌.సుధాకర్‌రావు కోరారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓసీపీ–2 గని భవిష్యత్‌ కోసం సహకరించాలన్నారు. ఆర్‌ అండ్‌ ఆర్‌ ప్యాకేజీ విషయంలో కోర్టు పరిధిలో ఉందని, కోర్టు తీర్పు ప్రకారం నడుచుకుంటమన్నారు. భూసేకరణ చేపట్టి గని భవిష్యత్‌ పెంచాలని, లేకుంటే బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తుర్కపల్లి శివారులో 88 ఎకరాల భూ సేకరణకు ప్రక్రియ కోసం అధికారులకు సమాచారం ఇచ్చామని ఆయన అన్నారు.

దుప్పట్లు, దుస్తులు అందజేత



దుప్పట్లు అందజేస్తున్న లైబ్రేరియన్‌ భారతి

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన లైబ్రేరియన్‌ భారతి సామాజిక సేవలతో నూతన సంవత్సర వేడుకలు వినూత్నంగా జరుపుకున్నారు. రాఘవపూర్‌ గ్రామ శివారులోని ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులు, వారి పిల్లలకు దుప్పట్లు, దుస్తులు అందజేశారు. భారతి భర్త వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్‌ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ: నూతన సంవత్సరం సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు సోమవారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–1 సీహెచ్‌పీ ఉద్యోగులకు, కాంట్రాక్ట్‌ కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. పిట్‌ కార్యదర్శి కిషన్‌ నాయక్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు పోశయ్య, ముఖ్య అతిథులుగా హాజరై కేక్‌ కట్‌ చేశారు. తిరుపతి, వెంకటస్వామి, నరేశ్‌, చంద్రమౌళి, విద్యాసాగర్‌ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి



కేక్‌ తినిపిస్తున్న కోరుకంటి చందర్‌

గోదావరిఖని: కాంగ్రెస్‌ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌ డిమాండ్‌ చేశారు. సోమవారం స్థానిక బీఆర్‌ఎస్‌ కార్యాలయంలో కేక్‌ కట్‌ చేసి స్వీట్లు పంచిపెట్టి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. ప్రజల పక్షాన ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్‌ ఇంజపురి పులిందర్‌, దొంత శ్రీనివాస్‌, దాతు శ్రీనివాస్‌, సాగంటి శంకర్‌, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు గోపు ఐలయ్యయాదవ్‌, నడిపెల్లి మురళీధర్‌రావు, మాదాసు రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం



సన్మానిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌ ఏపీఏ గనికి చెందిన ఉద్యోగులు పి.మహేశ్‌, కె.శ్రీకాంత్‌ను సోమవారం అధికారులు సన్మానం చేశారు. సింగరేణి దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా మహేశ్‌ ఎంపిక కాగా, ఏఎస్‌ఎస్‌ మరియు న్యూమెరికల్‌ మోడలింగ్‌ టెక్నాలజీతో పాటు ఫీల్డ్‌ మానిటరింగ్‌ కన్వర్జెన్సీ డేటాను ఉపయోగించి గేట్‌ రోడ్‌ స్పెషాలిటీ విశ్లేషణ మీద పీహెచ్‌డీ పట్టా పొందిన అడిషనల్‌ మేనేజర్‌ శ్రీకాంత్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజినీర్‌ టి.రఘురాం, ఎస్‌వోఎంలు కె.జనార్దన్‌, కె.తిరుపతి, సేఫ్టీ అధికారి ఎం.రమేశ్‌, పిట్‌ ఇంజినీర్‌ కేపీజే వెంకటేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే భీం కోరెగావ్‌ విజయం



పూలమాల వేస్తున్న కార్పొరేటర్‌ స్వామి

గోదావరిఖనిటౌన్‌/కోల్‌సిటీ: దశాబ్దాల తరబడి దళితులు సామాజికంగా ఎదుర్కొంటున్న వెలివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలితమే భీం కోరెగావ్‌ విజయమని కాంగ్రెస్‌ రామగుండం ఫ్లోర్‌ లీడర్‌ మహంకాళి స్వామి అన్నారు. ఆల్‌ ఇండియా అంబేద్కర్‌ యువజన సంఘం, తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కార్పొరేషన్‌ కార్యాలయం వద్ద గల డాక్టర్‌ బీఆర్‌.అంబేద్కర్‌ విగ్రహం ఎదుట విజయోత్సవ దినం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీశ్‌ ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్లు కల్వల శిరీషసంజీవ్‌, దొంత శ్రీనివాస్‌, నాయకులు వడ్డేపల్లి శంకర్‌, బొంకూరి మధు, మైస రాజేశ్‌, మంథెన లింగయ్య, అడుకపురం చంద్రమౌళి, దుబాసి బొందయ్య, పోగుల రంగయ్య, శనిగరం రామస్వామి, గొర్రె నర్సింగారావు, రాసపల్లి రవికుమార్‌ పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి నూతన కాలనీ ఆవిర్భావం



నూతన కాలనీ ప్రారంభోత్సవం

కోల్‌సిటీ/గోదావరిఖనిటౌన్‌: రామగుండం మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలో రాజ్యలక్ష్మి పేరుతో కొత్త కాలనీ ప్రారంభమైంది. స్థానిక సిమ్స్‌ మెడికల్‌ కాలేజీ వెనుక ఉన్న ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకున్న ప్రజలు రాజ్యలక్ష్మి పేరుతో కొత్త కాలనీని ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం మాజీ కౌన్సిలర్‌ గాజుల రాజమల్లు దంపతుల ఆధ్వర్యంలో కొత్త కాలనీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్‌ కాంగ్రెస్‌ ఫ్లోర్‌ లీడర్‌ మహంకాళి స్వామితోపాటు కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కాల్వ స్వరూప శ్రీనివాస్‌, సాగంటి శంకర్‌, దాతు శ్రీనివాస్‌, పులేందర్‌, దుబాసి లలిత మల్లేశ్‌ మాట్లాడుతూ కొత్తగా ఆవిర్భవించిన కాలనీ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాలనీ ముఖ్య నాయకులు కచ్చకాయల సదానందం, గాజుల హరీశ్‌, దబ్బేట శంకర్‌, ఉరవకొండ రమేశ్‌, కే.పీ.రాజ్‌కుమార్‌, శంకర్‌, రమేశ్‌, సమ్మయ్య, రాజేందర్‌, బేబీ శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపల్లిలో వికసిత్‌ భారత్‌ సంకల్ప యాత్ర



ఎల్‌ఈడీ స్క్రీన్‌పై అవగాహన

ఎలిగేడు: మండలంలోని నారాయణపల్లిలో వికసిత్‌ భారత్‌ సంకల్పయాత్రలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రచార రథంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌పై గ్రామస్తులకు చూపించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఎస్సీమోర్చా అధికార ప్రతినిధి జూడి బాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పీఎం మోడీ దేశవ్యాప్తంగా పేదలకు, రైతులకు, మహిళలకు అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరేవిధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మిషన్‌ వాత్సల్య పథకం ద్వారా తల్లిదండ్రులు లేని అనాథలు, ఒంటరి పిల్లలకు నెలకు రూ.4వేల ఆర్థిక సాయం అందజేస్తారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎల్‌ఈడీ స్క్రీన్‌ ద్వారా వివరించారు. నోడల్‌ ఆఫీసర్‌ సునీల్‌మార్‌, ఆరోగ్యమిత్ర సునీత, స్పందన ఎన్‌జీవో గౌతమి, నాబార్డు ఏజీఎం జయప్రకాశ్‌, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు ఏఎస్సైగా పదోన్నతి



బాలాజీకి స్టార్‌ పెడుతున్న ఏసీపీ శ్రీనివాసరావు

కమాన్‌పూర్‌: కమాన్‌పూర్‌ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్య బాలాజీ నాయక్‌ ఏఎస్సైగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన బాలాజీ నాయక్‌కు గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాసరావు, ఎస్సై బేతు రాములు స్టార్‌ పెట్టి అభినందించారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



జూలపల్లి: పెద్దాపూర్‌లో క్రికెట్‌ పోటీలు

జూలపల్లి: గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి సూచించారు. మండలంలోని పెద్దాపూర్‌లో పెద్దెల్లి భాగ్య స్మారక మండలస్థాయి క్రికెట్‌ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో తమ ప్రతిభను మెరుగు పర్చుకోవాలని, శారీరక ఆరోగ్యంతో పాటు ఉపాధి అవకాశాలు పొందడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. గ్రామీణ యువతకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాయకులు జూలపల్లి మార్కెట్‌ కమిటీ మాజీ అధ్యక్షుడు పాటకుల అనిల్‌, మద్దెల నరేశ్‌, గంగయ్య, చంద్రమౌళి, నిర్వాహకులు సీపెల్లి నరేశ్‌, రాజు, గంగయ్య, కల్లెపెల్లి నరేందర్‌, సాగర్‌ ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప శోభాయాత్ర



శోభాయాత్రలో అయ్యప్పస్వాములు, భక్తులు

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ సముదాయంలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఊరేగింపు వేడుకలు సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వాములు భక్తిగేయాలు ఆలపిస్తుండగా, మహిళా కోలాటం ఆడారు. అయ్యప్ప గురుస్వాములు గోపగాని రాములుగౌడ్‌, పిల్లి శివయ్య, పందుల మధునయ్య, ఇల్లందుల శ్రీనివాస్‌, ఆలయ కమిటీ చైర్మన్‌ కోలాహలం శ్రీనివాస్‌రావు, పూజారి కమ్మల చంద్రశేఖర్‌శర్మ ఉన్నారు.